epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 42 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 20 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## పాలనలో ఇందిరాగాంధీ
# ఓ రోల్‌మోడల్
### ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం



- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం
- జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**హైదరాబాద్, నవంబర్ 19:** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పా లన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నా మని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని

మిగతా 2 లో



## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్


ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం
టెక్ శంకర్, నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం

2



## విశ్వప్రేమకు ప్రతిరూపం
# సత్యసాయి
### అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**
**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**
**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ**



**పుట్టపర్తి :** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రే మకు ప్రతిరూపంగా సత్యసా యి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది

మిగతా 5 లో

## పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం
స్వాగతించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం
భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే
శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు

.. వివరాలు 5లో



## ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయి
ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా
శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పవన్

.. వివరాలు 5లో



2

## పెరుగుతున్న చలి
ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## జూబ్లీహిల్స్ జోష్
# ఖతం!
ఉప ఎన్నికల రూపంలో అకాల అగ్నిపరీక్ష!?

**సమయం ప్రత్యేకప్రతినిధి, హైదరాబాద్** :రాజ్యాంగ సంక్షోభంలో పాలకవర్గం గత సార్వత్రిక ఎన్నికల్లో లభించిన అనూహ్య విజయం, ఆ వెంటనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందిన అదనపు ప్రోత్సాహం.. ఇవన్నీ పా లక కాంగ్రెస్ పార్టీకి అకాల ఆనం దాన్ని మాత్రమే మిగిల్చాయి. పక్షాం తర శాసనసభ్యుల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం విధించిన కఠిన గడువు ఇప్పుడు ఆ 'జోష్'ను పూర్తిగా ఖతం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో

మిగతా 4 లో



## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు
నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు




3

## ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే!



ఇస్లాంలో బలిదానానికి తావులేదు
ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఒవైసీ

3

## హిందూ మహిళలు మేల్కోవాలి
ఆస్తులుంటే వీలునామా రాయండి
సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

4



## అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు ఇక మోక్షం
బ్యాంకులో వివరాలు సమర్పించి పొందవచ్చు



# హిడ్మాను పట్టుకుని కాల్చారు

**మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి**

**మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, నవంబర్ 19:** పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉ ంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది.హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణెలిష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్ 19:** ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ - వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ - వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

# ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

**వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి**

**కొల్లాపూర్, నవంబర్ 19:** రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీరమాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# భూమి విషయంలో ఎస్ఐ జోక్యం

**ట్యాంక్ ఎక్కి మహిళ నిరసన**



**మహబూబాబాద్, నవంబర్ 19:** తమ భూమి తమకు చెందకుండా ఎస్సై అడ్డుపడుతున్నాడంటూ, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. తమ భూమి విషయంలో ఎస్ఐ జోక్యంపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే పోలీసులు సర్ది చెప్పి ఆమెను దింపారు. మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మంగళంపల్లి ప్రసాద్‌కు ఇద్దరు సోదరులు. తమ తండ్రి వారసత్వంగా వచ్చిన 22 గుంటల వ్యవసాయ భూమిని ముగ్గురికి కాకుండా.. ఇద్దరికీ మాత్రమే పంపిణీ చేశాడు. దీంతో ప్రసాద్.. గత నెలలో తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీన్ని పట్టించుకోకుండా ఎస్సై ఉపేందర్.. ప్రసాద్, ఆయన భార్య ఏకాంతను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వారికి రావాల్సిన ఏడు గుంటల భూమిని దక్కకుండా చేస్తున్నాడని ఏకాంత.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని ఆమెకు సర్ది చెప్పి.. కిందికి దింపేందుకు ప్రయత్నాలు చేసారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

మొదటి పేజీ తరువాయి

గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని




లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# పెరుగుతున్న చలితీవ్రత

**ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

హైదరాబాద్, నవంబర్ 19: రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావం-ణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉ ష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉ ష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# ఐబొమ్మ రవికి పోలీస్ కస్టడీ

**ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**



**హైదరాబాద్, నవంబర్ 19:** పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

- ఏడుగురు కీలక నేతలు హతం
- టెక్ శంకర్, నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం



**విశాఖపట్టణం, నవంబర్ 19:** మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెలిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ఉాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ మావోయిస్టులను ఏలూరు , కాకినాడ, కోనసీమ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే 5 జిల్లాల ఎస్పీలు ,రేంజ్ ఐజీలు కమాండ్ రూమ్‌కు చేరుకున్నారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, పిస్టల్స్, డిటోనేటర్లు, మ్యా÷-జగ్జైన్లు ,మొబైల్స్, సిమ్ కార్డులు,పెన్ డ్రైవ్‌లు, విప్లవ సాహిత్యం, హిడ్మా ఫొటోలను స్వాధీనం చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదు-రుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు పట్టుబడుతున్నారని ఏడీజీ తెలిపారు.

# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

- ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- కార్యకర్తలకు బీజేపీ చీఫ్ రామ్ హెచ్చరిక



**హైదరాబాద్, నవంబర్ 19:** పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని రామచందర్ రావు కోరారు.

# మహిళల హక్కుల బలోపేతానికి కృషి

**రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క**



**హైదరాబాద్, నవంబర్ 19:** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ఉన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య, దాసరి హరిచందనతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

**ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**


**హైదరాబాద్, నవంబర్ 19 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# హిందూ మహిళలు మేల్కోవాలి

**ఆస్తులుంటే వీలునామా రాయండి**

**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నవంబర్ 19:** దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.






# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

**నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు**

**ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ**

**హైదరాబాద్, నవంబర్ 19:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల పక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ పక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

# లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి



**కరీంనగర్, నవంబర్ 19:** నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగిపోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాది మాటంటే మాటే. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

# ఇస్లాంలో బలిదానానికి తావులేదు

**ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే ● ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ**

**హైదరాబాద్, నవంబర్ 19:** ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీ వీడియోలో ఆత్మాహుతి దాడిని బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఉమర్ వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్, నవంబర్ 19:** నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.



సంపాదకీయం

# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ!

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మనన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందు బాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్ధాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్ల భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్థానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్ధాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

# జూబ్లీ హిల్స్ జోష్ ఖతం!

మొదటి పేజీ తరువాయి



అత్యంత కీలకమైన పక్షాంతర నిరోధక చట్టం అమలులో నెలకొన్న అనిశ్చితి, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి అకాల అగ్నిపరీక్షగా మారింది. కేవలం రాజకీయ ఉత్సాహం కంటే, రాజ్యాంగపరమైన బాధ్యతలే ముఖ్యమనే సందేశాన్ని న్యాయ స్థానం పంపడం మూలకారణం. సంస్థాగత వైఫల్యం శాసనసభ్యుల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో సభాపతి చూపిన దీర్ఘకాలిక జాప్యం, దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించింది. 'ముందు నుయ్యి, వెనుక గోయి' వంటి కష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నామని పాలకవర్గం వాదించినప్పటికీ, రాజ్యాంగ ధర్మాన్ని నిలబెట్టాల్సిన సంస్థాగత బాధ్యత ను నిర్లక్ష్యం చేయడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. న్యా యవ్యవస్థ ఇచ్చిన తుది గడువు కేవలం ఒక రాజకీయ నిర్ణ యాన్ని బలవంతంగా తీసుకునేలా చేయడం మాత్రమే కా దుబీ భారత రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య ప్రక్షా ళనను కోరుకోవడంలో గల ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

పక్షాంతర రాజకీయాల మూల్యం ఉప ఎన్నికల సంకటానికి మూల కారణం కేవలం న్యాయస్థానం ఆదేశాలు కాదు, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పాలకవర్గం అనుసరించిన పక్షాంతర రాజకీయాలే. ప్రతిపక్ష పార్టీ (బిఆర్‌ఎస్) నుంచి వచ్చిన పది మంది శాసనసభ్యులను సాదరంగా ఆహ్వానించడం ద్వారా, కాంగ్రెస్ తన రాజకీయ పక్షానికే పెద్ద వల వేసుకుంది. అధికారంలోకి వచ్చినా, తమ బలాన్ని పెంచుకోవాలనే అనాలోచిత నిర్ణయం, ఈరోజు అధికారాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన ధైర్యాన్ని పరీక్షించేలా చేసింది. స్వచ్ఛందంగా పదవీ త్యాగం చేయించే వ్యూహం కూడా, న్యాయస్థానం తీర్పు ద్వారా వచ్చే రాజ్యాంగపరమైన అవమానాన్ని తప్పించుకోవడానికి పడుతున్న పాకులాటగానే కనిపిస్తోంది.

పాలనపై పెను భారం ఖైరతాబాద్, స్టేషన్ ఘనపూర్ (ఉదాహరణకు కడియం శ్రీహరి వంటి సీనియర్ నాయకుల నిర్ణయాలు సహా) వంటి స్థానాలలో ఉప ఎన్నికలు అనివార్యమైన పక్షంలో, అది కేవలం కొన్ని స్థానాల గెలుపోటముల లెక్క కాదు. ఇది పాలనపై తీవ్ర భారం. ప్రభుత్వ యంత్రాంగం, అధికార యంత్రాంగం ఉప ఎన్నికల హడావుడిలో మునిగిపోవడం వల్ల, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సమర్థంగా అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఎన్నికల కోడ్ పేరుతో ముఖ్యమైన అభివృద్ధి పనులు నిలిచిపోవడం, పాలకవర్గంపై విమర్శలకు మరింత ఆజ్యం పోస్తుంది. అభ్యర్థుల సంక్షోభం ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అంతర్గత సంఘర్షణకు దారి తీస్తున్నాయి. ఫిరాయించిన శాసనసభ్యులకు మళ్లీ టిక్కెట్లు ఇస్తే, ఆయా నియోజకవర్గాల్లో గతంలో పోటీ చేసి ఓడిపోయిన లేదా బలమైన నాయకత్వం ఉన్న పాత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తారు. టిక్కెట్ల కేటాయింపులో తలెత్తే ఈ ఆధిపత్య పోరు, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యానికి కారణమవుతుంది. ఇది రాజకీయ పక్షపు క్రమశిక్షణను దెబ్బతీసి, పాత నాయకులు తమ నిరాశను వ్యక్తపరచడానికి బి.ఆర్.ఎస్. లేదా బి.జె.పి. వంటి ఇతర కూటములకు పరోక్షంగా సహకరించే అవకాశాలు లేకపోలేదు. నైతిక వైఫల్యం ఒకవైపు సుప్రీంకోర్టు ఆదేశాలు, మరోవైపు ఉప ఎన్నికల భారం, ఈ మొత్తం వ్యవహారం ప్రజల్లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఒకవేళ కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గణనీయమైన స్థానాలను కోల్పోతే, అది కేవలం ఎన్నికల ఓటమి మాత్రమే కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజల్లో ఏర్పడే మొదటి నైతిక తిరస్కరణ అవుతుంది. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, కేవలం సంఖ్యాబలం పెంచుకోవడంపైనే దృష్టి సారించిన పాలకవర్గపు ఆలోచన విధానంపై ఇది తిరుగుబాటు అవుతుంది. రాజ్యాంగ నైతికతకు పరీక్ష నిస్సందేహంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ఎన్నికలు ఒక అకాల అగ్నిపరీక్ష. ఈ పరీక్ష కేవలం ఎన్నికల్లో గెలుపోటములకు సంబంధించింది మాత్రమే కాదు, రాజ్యాంగ నైతికతను, ప్రజాస్వామ్య విలువలను ఏ మేరకు గౌరవిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. పక్షాంతర రాజకీయాల ఉచ్చును ఛేదించుకొని, ప్రభుత్వాన్ని సుస్థిరంగా నిలబెట్టుకోవడం, ఎన్నికల వ్యూహాల కంటే పాలనకే ప్రాధాన్యత ఇవ్వడం. ఇవే ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడటానికి పాలకవర్గానికి ఉన్న ఏకైక మార్గాలు. ఈ ఉప ఎన్నికల ఫలితం రాబోయే రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు దిశానిర్దేశం చేస్తుంది.



## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

**చెన్నై, నవంబర్ 19:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

# విరాళ రూపంలో 415 కోట్లు వసూలు

## అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు

## కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్

## విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ



**న్యూఢిల్లీ, నవంబర్ 19:** అల్ ఫలాహ్ గ్రూపు ఛైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్ధిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి. మరోవైపు.. విశ్వవిద్యాలయానికి న్యాక్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకు గానూ ఇవి జారీ చేసినట్లు తెలిపింది.



# అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు ఇక మోక్షం

## బ్యాంకులో వివరాలు సమర్పించి పొందవచ్చు

**ముంబై, నవంబర్ 19:** బ్యాంకులు, లేదా నాన్ బ్యాంకింగ్ సంస్థల్లో మదుపు చేసి మర్చిపోయిన, లేదా మిగులు సొత్తు మీకు దక్కే ఛాన్స్ ఇప్పుడు వచ్చింది. కేంద్రం ఇటీవల ఈ సొమ్ములు తీసుకునేందుకు చాలా సులువైన వెసులుబాటు కల్పిస్తోంది. ఈ సొత్తుకు మీరు హక్కుదారులు, లేదా వారసులైన ఎడల నిరూపయోగంగా బ్యాంకుల్లో ఉండిపోయిన సదరు సొమ్ములు చాలా సులభంగా మీ చేతికి వస్తాయి. బ్యాంకుల్లో మిగిలిన చిన్న మొత్తాలు, డిపాజిట్లు, ఇలా ఎన్నో వివరాల గురించి చాలా మందికి తెలియక పోవడంతో అవి అలాగే ఉండిపోయాయి. భారత రిజర్వ్ బ్యాంక్ ప్రకారం, బ్యాంకు ఖాతాల్లో 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అలా మిగిలిన డబ్బులు 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు'గా పరిగణించబడతాయి. ఇవి సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, లోన్ బ్యాలెన్స్‌లు, చెక్‌లు, ట్రాన్స్‌ఫర్లు, ప్రీపెయిడ్ కార్డుల్లో మిగిలిన మొత్తాలు లేదా విదేశీ కరెన్సీ డిపాజిట్లు కూడా ఉండవచ్చు. ఇటువంటి మొత్తాలు బ్యాంకులు నెలవారీగా సమీక్షించి, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌కి బదిలీ చేస్తాయి. ఈ సొమ్ములే ఇప్పుడు అర్హులైన వారికి అందజేసేందుకు మోదీ సర్కారు చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి గత నెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఒక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ పక్రియ చాలా సులభం, ఇంకా వేగవంతం కూడా. మీ బ్యాంకు ఖాతా వివరాలను చూసుకోండి. బ్యాంకు వెబ్‌సైట్ లేదా యాప్‌లో లాగిన్ అయి, పాత ఖాతాలు లేదా మెచ్యూరిటీ పూర్తయిన ఈఆలను తనిఖీ చేయండి. ఖీఃఎ వెబ్‌సైట్‌లో ఆఇం సెక్షన్‌లో కూడా మీరు చెక్ చేయవచ్చు. లేని పక్షంలో బ్యాంకు బ్రాంచ్‌లో సహాయం తీసుకోచ్చని ఆర్‌బిఐ సూచించింది.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

మొదటి పేజీ తరువాయి

జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.



## పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయి-ంతే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

### భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే
### శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు

విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

## ఎందరినో ప్రభావిత చేసిన సత్యసాయిబాబా


### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కల్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శా-స్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్ధాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహానీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం' అని పవన్ కళ్యాణ్ అన్నారు. మన కంటే ఎక్కువగా శ్రీ సత్యసాయి బాబా గురించి విదేశాలకు తెలుసు అని చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వసం

మొదటి పేజీ తరువాయి

అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని



అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా

మొదటి పేజీ తరువాయి



చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ఎ÷-లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు. మీరు చేసేది రాజ్యాంగ బద్ధమైన పాలన అనుకుంటున్నారా..?.. తాలిబన్ల పాలన అనుకుంటున్నారా..?.. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బాధేస్తుంది.. తప్పు చేస్తే శిక్షించండి.. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు కాపీనేత..

**కాకినాడ :** చంద్రబాబు ఒక కాపీ నేత.. ఎక్కడైనా ఒక బెస్ట్ ఉంటే దాన్ని తీసుకుని ఇది నాదేనని చెప్పుకోవటంలో దిట్ట అని వైసీపీ మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం.. వైసీపీ రైతు భరోసా పథకానికి కాపీ.. రైతులను అప్పుల కోసం తిరగొద్దనే లక్ష్యంతో రైతు భరోసా పథకం తెచ్చిన జగన్.. గతంలో చంద్రబాబు హయాంలో ఎన్నికల హామీలు ఎగ్గొట్టడం అలవాటు అయింది. కానీ, జగన్ ఇచ్చిన.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం-పీఎం కిసాన్ కు అదనమని చెబుతున్నారు.. తొలి ఏడాది రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని మాజీమంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. అయితే, గత వైసీపీ హయంలో 53 లక్షల మందికి పథకాన్ని అమలు చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం 7 లక్షల మందికి ఎగ్గొట్టారు అని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. 7 లక్షల మందికి తగ్గటమంటే రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని వదిలేశారు.. లేకుంటే వలస వెళ్లారు.. వాళ్లకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదా.. అంటే ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా.. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 53 లక్షల మందికి 34 వేల కోట్లకు పైగా ఇచ్చారు.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, ఇప్పటి వరకు రూ. 4,685 కోట్లు మాత్రమే ఇచ్చారని కురసాల కన్నబాబు తెలిపారు. ఇవ్వాల్సిన దాని కన్నా ఇంచుమించి 17 వేలకోట్లు కోత పెట్టారు.. కూటమి ప్రభుత్వం రైతులకు మొత్తం 16,746 కోట్లు బాకీ పడింది.. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసిన ఘటన జగన్ కి దక్కింది.. భూ యజమాని హక్కులు కాపాడుతూ సీసీఆర్సీ కార్డులు తీసుకువచ్చాం.. ఇప్పుడు కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయలేదు.. రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు.. అన్నీ సంక్షేమ పథకాలు కూడా కౌలు రైతులకు అందించిన ఘనత ఒక్క జగన్ దే.. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా వారిని కౌలు రైతులను చంద్రబాబు వదిలేశారని వైసీపీ నేత కన్నబాబు అన్నారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు



మొదటి పేజీ తరువాయి

పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తు న్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి :** శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేసేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని ప్రకటించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకటి.. రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు వీలుంటుందన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్‌ఓడి ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో ర్యాండమ్‌గా తొలి విడతలో 5,500 మందిని ఎంపికచేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు.

## పేదల కోసం జీవితం అర్పించిన మహనీయురాలు ఇందిరా గాంధీ.





**బాన్సువాడ,నవంబర్19(సమయం న్యూస్) :** పేద ప్రజల కోసం తన సమస్త జీవితాన్నే అంకితం చేసిన దేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు గారు ఆమె సేవలను ఘనంగా స్మరించారు. గరీబీ హటావో వంటి పథకాల ద్వారా పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణలు, మహిళల సాధికారత వంటి అనేక సంస్కరణల ద్వారా సామాజిక సమానత్వాన్ని బలోపేతం చేశారు. పచ్చ విప్లవానికి ఆమె ఇచ్చిన ప్రోత్సాహంతో దేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించగా, విజ్ఞాన%-%సాంకేతిక రంగాల్లో భారత యువతకు విశాలమైన అవకాశాలు అందించారు. 1971 యుద్ధంలో ధైర్యంగా ముందుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సాధనకు మద్దతు ఇచ్చి దేశ భద్రతకు అగ్రగామిగా నిలిచారు. గ్రామీణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను విస్తరించడంతోపాటు, పేదలకు గృహాలు, విద్య, ఉపాధి అవకాశాలు అందేలా అనేక సంస్కరణలు అమలు చేశారు. అంతర్గత భద్రత, దేశ సమగ్రత కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్న ఆమె ప్రజాస్వామ్య విలువలను చివరి శ్వాస వరకు కాపాడిన మహనీయురాలిగా చరిత్రలో నిలిచారు. ఇందిరా గాంధీ సేవలు భారత రాజకీయ, సామాజిక రంగాల్లో చిరస్థాయి గుర్తింపును పొందాయని, ఆమె చూపిన మార్గం భావి తరాలకు ప్రేరణగా నిలుస్తుందని కాసుల బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇందిరా గాంధీ చిరస్మరణీయురాలు

- టీ పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి .



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 19 :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు అని టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుదవారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గరీభి హటావో అనే నినాదంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి, ప్రజా రంజక పరిపాలన అందించిన స్వర్ణయ ఇందిరాగాంధీ అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లకు లోపు ఉచిత కరెంటు 500 రూపాయలకు సిలిండర్,రేషన్ షాప్ లో సన్న బియ్యం, ఇస్తూ రైతులకు సన్న వడ్లకు బోనస్ అందజేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోపాల్ రావు ఆత్మ కమిటీ డైరెక్టర్లు భవాని తిరుపతి సయ్యద్ బాబా మామిడి కృష్ణ శాంతం స్వామి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కృపానందం మాజీ కోఆప్షన్ నెంబర్ గంగిశెట్టి రాజు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలింగారి రాజు గౌడ్ మాజీ ఎంపిటిసి పంజాల రాజు గౌడ్ గజ్వేల్ టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మిదే నరేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిల్లు రెడ్డి వేణుగోపాల్ నాయిని శ్రీనివాస్ ప్రభాకర్ గౌడ్ కొండ రవి మామిడి మహేష్ మైనార్టీ నాయకులు జమీర్ గిరిమల్లె రాజు మాజీ వార్డ్ మెంబర్ రమేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఈ నెల చివరి వరకు గడువు.

**సంగారెడ్డి నవంబర్19( సమయం న్యూస్).:** బి.సి. ఉపకారవేతనాలకు దరఖాస్తులను ఈనెలకారు లోపు అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆకారపు జగదీష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని జెడ్పీహెచ్ఎస్, ఏయిడేడ్, మున్సిపల్ పాఠశాలల్లో 9,10వ తగతులు చదువుచున్న బీసి, ఈబిసి విద్యార్థులు ఇందుకు అర్హులని, 2025-26 విద్యాసంవత్సరానికి ప్రతి విద్యార్థికి రూ. 4 వేల చొప్పున ప్రీ మేట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు చేయబడుతుందని ఆయన తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతం వారు రూ. 1.50 లక్షలు, రూ. 2 లక్షలలోపు ఆదాయం ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు htpps://telanganaepass .cgg.gov.in వెబ్ సైట్ లో ఆదార్ కార్డు, కుల, ఆదాయం పాస్ పోర్ట్ సైజ్ పోటీ, బ్యాంకు పాస్ బుక్ కాపీ, స్టడీ సర్టిఫికేట్ జతచేసి ఆన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు, ధృవీకరణ పత్రాలను జతపరచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయములో అందజేయాలని ఆయన సూచించినారు.

## శ్వాస పై ధ్యాస పెట్టండి !

**హైదరాబాద్ నవంబర్ 19( సమయం న్యూస్). :** శ్వాస కష్టంగా ఉంటే ' సి. ఒ. పి. డి ' ( క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) గా అనుమానించాలని ,ప్రపంచ సి.ఒ.పి.డి. దినోత్సవం ( 19 నవంబర్ ) సందర్భంగా నిత్య హోమియోపతి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీనియర్ హోమియో ఫిజిషియన్ డా. గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు అన్నారు. ఊపిరి ఆడకపోవడం లేదా దీర్ఘకాలిక దగ్గు వంటి తేలికపాటి లేదా అప్పుడప్పుడు వచ్చే లక్షణాలను విస్మరించకూడదని , సకాలంలో వైద్య సలహా మరియు రోగ నిర్ధారణ పొందడం ద్వారా, సి.ఒ.పి.డి వ్యాధిని ముందుగానే గుర్తించి, మెరుగైన చికిత్స పొందవచ్చని , డా.దుర్గాప్రసాద్ రావు న్యూస్ టుడే కి తెలిపారు. శ్వాస వ్యాయామాలు , పోషకాహారం, ధూమపానం మానెయ్యడం ద్వారా చాలా మంది సి.ఒ.పి.డి రోగులు చురుకైన, సంతృప్తికరమైన జీవితం కొనసాగించవచ్చని , సి.ఒ.పి.డి వ్యాధిలో ధూమపానం అత్యంత సాధారణ కారణం అయినప్పటికీ , వాయు కాలుష్యం, ప్యాసివ్ స్మోకింగ్, దుమ్ము , పొగ , రసాయనాల వాడకం తో కూడా ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, కొన్ని సందభాలల్లో జన్యు పాత్ర కూడా ఉంటుందని తెలియజేశారు.

మనం పీల్చే గాలిని రక్షించి , స్వచ్ఛమైన గాలి ని సృష్టించుకోవడం , సి.ఒ.పి.డి నివారణలో ప్రాథమిక భాగమని , శ్వాస పై ధ్యాస పెడితే స్వేచ్ఛాయుత జీవితం గడుపొచ్చని డా. రావు అన్నారు.

# యోనెక్స్-సన్‌రైజ్ 48వ నేషనల్స్ ముగింపు

- తెలంగాణ బాలికలకు గర్జన జాతీయ విజేతల కిరీటం




**హైదరాబాద్, క్రీడా విభాగం, నవంబర్ 19:** అరుణాచల్‌ప్రదేశ్ ఇటానగర్ వేదికగా జరిగిన యోనెక్స్%-సన్‌రైజ్ 48వ ఇంటర్ స్టేట్, ఇంటర్ జోనల్ % జూనియర్ నేషనల్స్ బ్యాడ్మింటన్ టోర్నీ బుధవారం ఘనంగా ముగిసింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన బ్యాట్మెంటన్ ప్రతిభావంతుల మధ్య జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు మరోసారి తమ దమకాన్ని చాటారు.అండర్-19 విభాగంలో తెలంగాణ బాలికలు అద్భుత ఫారమ్‌లో రాణిస్తూ ప్రత్యర్థులను అదరగొట్టి జాతీయ విజేతలుగా మెరిశారు. ఆఖరి వరకు దూకుడును కొనసాగించిన రాష్ట్ర జూనియర్ బాలికల జట్టు నిర్ణాయక మ్యాచ్‌లో చెలరేగి ఫస్ట్ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. అదే విభాగంలో ఢిల్లీ జట్టు రన్నరప్‌గా నిలిచింది. మరోవైపు తెలంగాణ బాలురు కీలక మైన ఢిల్లీ జట్టుతో తడబడి తృతీయ స్థానం దక్కించుకున్నారు. పోటీలంతా మంచి నైపుణ్యం ప్రదర్శించినప్పటికీ సెమీఫైనల్‌లో కొన్ని కీలక పొరపాట్లు వారికి ఖరీదయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ జట్టును జాతీయ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో సాధించిన ఈ విజయాలు తెలంగాణ బ్యాడ్మింటన్‌కు మరింత గౌరవం తీసుకొచ్చాయని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనతో రాష్ట్రం నుంచి మరిన్ని ప్రతిభావంతుల ఎదుగుదల నమోదవుతుందని క్రీడావర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం
- మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి
- 69లక్షల59 వేలతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




**మెదక్ నవంబర్19( సమయం న్యూస్). :**జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎ ంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు..ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు. గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలపై వివరమైన చర్చ జరిగింది..జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు.సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు . జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ఠ కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డి.జి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి. ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొ దటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 1000 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ గారి చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని పీడీఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సి ఎస్ ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు 69 లక్షల 59 వేల రూపాయలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.రఘునందన్ రావు కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ మీటింగ్లో చర్చించిన అంశాలను, సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి మృతి యావత్ ప్రజలకు తీరని లోటు

- మహమ్మద్ అసద్
- హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్





**ఖమ్మం, నవంబర్ 19: ( సమయం న్యూస్ )** మృదు స్వభావి , శాంత చిత్తం, నగుమోము , సాదాసీదా నడవడిక , ఎంతో ఎదిగిన , ప్రచారానికి దూరంగా ... తన జీవితాన్ని కుల మతాలకు అతీతంగా సామాజిక సేవలో అంకితం మొనర్చిన ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి ఆకస్మిక మృతియావత్ ప్రజలకు తీరని లోటని ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అసద్ , హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ లు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటిస్తూ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ కు చెందినముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మిఒక ఇస్లామిక్ స్కాలర్ మాత్రమే కాకుండా దేవరకొండలో అతిపెద్ద మదర్సా నుకొల్పి , వేలాదిమంది కీవిద్యా బోధనగావించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఆయన సేవలు విస్తరించుకుంటూ పోయాయని , మూర్తి భవించిన మానవత్వానికిప్రతీకగాప్రజల మనసులలో నిలిచిపోయారని కొనియాడారు. జమియత్ ఒలేమా ఏ హింద్ దేవరకొండ అధ్యక్షులుగా , నల్లగొండ ఉపాధ్యక్షులుగా పనిచేస్తూనే , దేశవ్యాప్తంగా సుమారు 7 వందలమసీదులు , మదర్సాల నిర్మాణాల వెనుక ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి నిలబడ్డారని చెప్పారు. ఇహ లోకంలోఎలాంటి పేరు ప్రఖ్యాతలను ఆశిం చకుండా ,ప్రచారాన్నికీ దూరంగా జీవితాన్ని గడిపిన ఆయన మృతి ఈనెల 16వ తేదీన దేవరకొండలో 17వ తేదీన దేవరకొ ండ లోనే ఆయన అంతిమ సంస్కారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని వేదాదిమంది ప్రజలు అంతిమయాత్రలలో పాల్గొన్నారు. ఆయన మరణ వార్త వినగానే ఖమ్మం జిల్లా కేంద్రం నుండి ఖమ్మం జిల్లా జమియత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి , మౌలానా ఇనాయతుల , మౌలానా ఆరిఫ్ , షఫీ లు తమతో పాటు బయల్దేరి , దేవరకొండలోని మక్కా మసీదులో జరిగిన ఆయనఅంతిమ వేడుకోలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందనిఅసద్ , హాఫిజ్ జవ్వాద్ లు తెలిపారు. ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి కుటుంబ సభ్యులకు సంతాపం తోపాటు సానుభూతి ప్రకటించారు. ఆయన గురించి ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలు నా యక్ , దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీందర్ నాయక్ , టిఆర్ఎస్ నాయకుడు బిల్యా నాయక్ , కాంగ్రెస్ నా యకులు మహమ్మద్ యూనుస్ , మహమ్మద్‌సిరాజ్ , మహమ్మద్ అక్బర్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి.. ఆడబిడ్డ లకు సారె గా..ఇందిరమ్మ చీర.

- మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి..
- ఆడబిడ్డ లకు సారె గా..ఇందిరమ్మ చీర.







**వికారాబాద్, నవంబర్,19(సమయం న్యూస్) :** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారంఅన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజక వర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం, ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుం దన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు,మహిళా సమాఖ్య వారితో మాట్లా డుతూ... ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకో వాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచా యతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు, సంబంధిత అధికారులు, జిల్లా,మండల సమాఖ్యఅధ్యక్షులు పాల్గొన్నారు.

# జిల్లాలో చిన్ననీటి వనరుల గణనను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


**భద్రాద్రి కొత్తగూడెం , నవంబర్ 19 : ( సమయం న్యూస్ )** జిల్లాలోని చిన్ననీటి వనరుల లెక్కను అత్యంత పకడ్బందీగా, శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులుకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేశవ్యాప్తంగా ఐదేళ్లకొకసారి నిర్వహించే 7వ మైనర్ ఇరిగేషన్ – రెండవ వాటర్‌బాడీస్ సెన్సస్ కార్యక్రమాన్ని జిల్లాలో ఎలా అమలు చేయాలన్న అంశంపై జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల గణనను సమగ్ర ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 2000 హెక్టార్లలోపు విస్తీర్ణం గల జలవనరుల గణనను మొబైల్ అప్లికేషన్ ద్వారా మాత్రమే చేపట్టాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. ముందుగా ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నమూనా గణన పూర్తిచేసిన అనంతరం మిగతా గ్రామాల్లో గణన కొనసాగించాలని సూచించారు. గ్రామ స్థాయిలో జిపిఓ లు , ఏ ఈ ఓ లు , టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు లను ఎన్యూమరేటర్లుగా పనిచేస్తారని, మండల స్థాయిలో ఏ.ఈ విద్యుత్ శాఖ ఏ ఈ ఇరిగేషన్ శాఖ పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, వ్యవసాయ శాఖ ఎం ఏ ఓ లు, ఎంపీడీవోలు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణన కోసం అవసరమైతే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను కూడా ఎన్యూమరేటర్లుగా వినియోగించాలని ఆయన సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు, లిఫ్ట్ ఇరిగేషన్ నీటి నిల్వ ప్రాంతాలు, బోర్వెల్ కు సంబంధించిన జలవనరులు సహా ప్రతీ నీటి వనరుకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరణ అనివార్యమని ఆయన పేర్కొన్నారు. గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి ఎన్యూమరేటర్లకు జిల్లా మరియు మండల స్థాయిలో తక్షణ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, మొబైల్ యాప్ వినియోగం, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరణ, వంటి అంశాల్లో స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల పరిధిలో చార్జి ఆఫీసర్స్ అయిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన సమాచారాన్ని సేకరించి గణన పనులపై సమన్వయం చేస్తూ ముందుకు సాగాలని ఆయన తెలిపారు. జిల్లాలోని




ప్రతి నీటి వనరు భవిష్యత్తు సాగునీటి ప్రణాళికలకు, నీటి సంరక్షణ చర్యలకు ముఖ్య ఆధారమని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి గణనను ఖచ్చితమైన సమాచారం మరియు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, సి పి ఓ సంజీవ రావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ అధికారి రమేష్, ఇరిగేషన్. ఈ ఈ అర్జున్, పంచాయతీరాజ్ ఈ ఈ , శ్రీనివాస్ , ఎంపీ ఎస్ఓ లు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో ఇందిరమ్మ సేవలు మరువలేనివి

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం , నవంబర్ 19 : ( సమయం న్యూస్)** మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్లు మానుకొండ రాధా కిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుక లకు హాజరయ్యారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యా లయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తొలి మహిళా ప్రధానిగా ఎంతో ధైర్య సాహసాలతో పరిపాలన అందించారని, బ్యాంకుల జాతీయకరణ, పేదలకు ఇందిరమ్మ పక్కా ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాల స్ఫూర్తితో.. తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సం క్షేమ పాలన అందిస్తోందని తెలిపారు. క్యాంపు కార్యాలయంలో మధిర, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు, టీపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర ఓబీసీ సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మద్ది వీరారెడ్డి, కిరణ్, కాంపాటి వెంకన్న, శ్రీకళా రెడ్డి, మాజీద్ భాయ్, ఉమర్, గౌస్, కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్ నుండి పారిపోయిన ఇద్దరు విద్యార్థులు తక్షణమే పట్టివేత



- తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య.

**తాండూరు, నవంబర్,19(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుండి పారిపోయిన ఇద్దరు విద్యార్థులను తాండూర్ టౌన్ పోలీస్ అధికారులు గంటల వ్యవ ధిలో పట్టుకున్నారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడంలో తాండూర్ పోలీసులు వేగవంతంగా స్పందించారు. ఈ వివరాలను తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు. సమాచారం ప్రకారం, పెద్దేముల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టల్ నుండి పారిపోయారు. విషయం తెలుసుకున్న తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తక్షణమే రంగంలోకి దిగి టీం ను ఏర్పాటు చేయడం జరిగింది. డీఎస్పీ ఎన్. యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించారు. సమన్వయంతో కూడిన గాలింపు చర్యల ఫలితంగా, పారిపోయిన విద్యార్థులను ఇదే రోజు సాయంత్రంలోపు పట్టుకోవడం జరిగింది. విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రులకు మరియు పాఠశాల యాజమాన్యానికి అప్పగించినట్లు డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు. ఈ విషయంలో పోలీసులు వేగవంతంగా స్పందించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తాండూర్ పోలీస్ అధికారులను డీఎస్పీ అభినందించడం జరిగింది.

# వయో వృద్దులు సమాజానికి జ్ఞాన బండాగారాలు

- పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.
- కలెక్టరేట్లో ఘనంగా వయోవృద్ధుల వారోత్సవాలు.



**సంగారెడ్డి నవంబర్19( సమయం న్యూస్) :** వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన బండాగారాలు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు 2025 ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... వయోవృద్ధులు మన సమాజానికి అపారమైన జ్ఞాన భాండాగారం. వారి అనుభవాలు, మార్గదర్శకాలు భవిష్యత్ తరాల నిర్మాణానికి దిక్సూచి లాంటివి అని అన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన చట్టాల పై సమగ్ర అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులను ఆమె సూచించారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకు వచ్చిన వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 జిల్లాలో పటిష్టంగా అమలు అవుతుందన్నారు ఈ చట్టం అమలు కోసం జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఈ చట్టం ద్వారా పరిష్కరించిన వివిధ కేసుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. వివిధ రంగాలలో పనిచేసిన వయోవృద్ధులు వారి అనుభవాలను భావితరాలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోనారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వయోవృద్ధుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం షాపు లాటరీ ద్వారా ఎంపిక.



**మహబూబ్ నగర్ నవంబర్19( సమయం న్యూస్) :** బుధవారం జిల్లా కలెక్టరెట్ లో (MBN 016) వైన్‌షాపునకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యం లో రీ లాటరీ నిర్వహించడం జరిగింది. ఇట్టి లాటరీలో (28) మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ లాటరీలో (22) నెంబర్ గల జెట్టం శ్రీను ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఎక్సైజ్ అధికారి సుధాకర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

# ఐ.డి.ఓ.సి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్





**కరీంనగర్ నవంబర్19( సమయం న్యూస్).:** సమీ కృత జిల్లా కార్యాలయాల సముదాయం( నూతన కలెక్టరేట్ బిల్డింగ్) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలిం చారు. కార్యాలయం చు ట్టూ చేపట్టిన మౌలిక సదుపాయాలను పర్యవేక్షించారు. వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. సూచనలు చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యంగా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ నవంబర్19( సమయం న్యూస్).:** తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు.( అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు) ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయోవృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, అడ్వకేట్ ఎర్రం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి.

● అదనపు కలెక్టర్ శ్యామల దేవి.



**ఆదిలాబాద్ నవంబర్19( సమయం న్యూస్) :** జిల్లాలో మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 13,612 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,48,052 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 1,04,379 చీరలు జిల్లాకు చేరినట్లు తెలిపారు. పంపిణీ షెడ్యూల్‌ను ఖరారు చేసి, లబ్ధిదారుల ఆధార్, ఫోటో, అవసరమైన వివరాల నమోదును తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. చీరల పంపిణీని సమన్వయంతో, పండగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజు, APM, DPM, మండల సమైక్య అధ్యక్షురాలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరాల పంపిణీ కి సమగ్ర ప్రణాళిక.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం నవంబర్19( సమయం న్యూస్).:** జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో, సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హత గల మహిళకు చీర అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపిణీ ప్రక్రియను నిష్పాక్షికంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలు, ఆలస్యాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో బౌతిక ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, రశీదుల యాజమాన్యం పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలతో సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారుఅనంతరం 'జల్ సంచయ్ %–% జన్ భాగీదారీ' కార్యక్రమంలో జిల్లా సాధించిన జాతీయ అవార్డు సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలను మహిళ సంఘ సభ్యులు సత్కరించారు.

# వయో వృద్ధులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణపేట జిల్లా ఆర్డీఓ -రాంచంద్రనాయక్



**నారాయణపేట, నవంబర్,19(సమయం న్యూస్) :** వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వాలని నారాయణ పేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు -2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని, ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాల ముందు మనం దేనికి సరి తూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదో చేస్తారని ఆశించరని,తమ కొడుకులు గొప్పగా ఉండాలని, కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు. కానీ ఈ మధ్య పత్రికలలో డబ్బు కోసం తల్లి ని చంపిన తనయుడు, ఆస్తి కోసం తండ్రిని కడతేర్చిన తనయుడు అనే వార్తలు వస్తుండటం చూసి ఎంతో బాధ కలుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తల్లి తండ్రి, కొడుకు,కోడలు, మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కూడా కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు. పిల్లలకు ఇచ్చిన ఆస్తిని కూడా వయో వృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆ యాక్ట్ కల్పిస్తుందని తెలిపారు. అలాగని అందరూ అలా ఉంటారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ వయో వృద్ధులను పట్టించుకోకుండా, వారి పోషణ భారం చూసుకోకుండా ఉండే వారిపై ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి వయోవృద్ధులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ.. మీకు, మీ వయసుకు ఉన్న అనుభవం ముందు ఏమీ మాట్లాడలేను అన్నారు. వయోవృద్ధులు తమ శక్తి మేరకు చిన్న చిన్న ఆరోగ్య చిట్కాలు, వ్యాయమం, నడక వంటివి చేయాలని, జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక పార్కు కూడా ఉందని గుర్తు చేశారు. వయోవృద్ధులు తమకు ఎలాంటి సమస్య ఉన్నా ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ ఆత్మారాం ఏడికే, సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు. ఒకరిద్దరు సీనియర్ సిటిజన్స్ జిల్లా కేంద్రంలో ఏదైనా ప్రభుత్వ స్థలం ఉంటే అందులో వయోవృద్ధుల సంక్షేమ భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్, డీ డబ్ల్యు ఓ ఉద్యోగులు సాయి, డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం సిబ్బంది, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
● మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలని
● సమాఖ్య ప్రతినిధులకు పిలుపు



**నిజామాబాద్ నవంబర్ 19( సమయం న్యూస్).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ జిల్లా లో పూర్తి పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీ.సీలో పాల్గొన్న సమాఖ్య ప్రతినిధులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీకి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎలాంటి విమర్శలు, పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ అయ్యేలా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణ కోసం నియోజకవర్గానికి ఒకరు చొప్పున స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తున్నామని అన్నారు. నిర్ణీత గడువు లోపు చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతులు, మహిళల వివరాలను పక్కాగా సేకరించాలని సూచిం చారు. కాగా, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇతోధికంగా తోడ్పాటును అందిస్తూ, అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా సామాజికంగా కూడా ప్రగతి పథంలో పయనించేలా సమాఖ్యలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల సభ్యులందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకుని, అవసరమైన వారు చికిత్సలు పొందేలా మహిళా సమాఖ్యలు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్రతి మహిళ చదువుకునేలా వయోజన విద్యా కార్యక్రమం విజయవంతానికి తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు. చదువు నేర్చుకున్న వారు ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలన్నారు. కల్తీ కల్లు, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై, ప్రత్యేకించి గర్భిణీలు వీటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ భూమి జోలికి వెళ్లకండి.. హైడ్రాకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ నవంబర్19( సమయం న్యూస్). :** శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగం పేట రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 16లోని 10 ఎకరాల 20 గుంటల భూమి జోలికి వెళ్లవద్దని హైకోర్టు హైడ్రా అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. సంబంధిత భూమి యజమానులను ఇబ్బంది పెట్టవద్దని పేర్కొన్నది. ఈ మేరకు భూమి యజమానులు బుధవారం (19.11.2025) తేదీన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కోర్టు ఉత్తర్వులతోపాటు దరఖా స్తును అందజేశారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో తమ భూమిపైకి వచ్చి ఇబ్బంది పెట్టవద్దని అందులో కోరారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగం పేటలోని సర్వే నంబర్ 16లో 10 ఎకరాల 20 గుంటల భూమి వై అంతిరెడ్డి సహా 9 మంది పేర్లపై ఉన్నది. సున్నం చెరువుకు సమీపంలో ఉన్న ఈ భూమి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధుల్లోకి వస్తుందని హైడ్రా అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు తమ భూమిలో ఫెన్సింగ్ వేయడానికి జేసీబీలను తీసుకువచ్చి భూమిని స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా ప్రయత్నించారని, తమ భూమిని ఎందుకు చదును చేస్తున్నారని ప్రశ్నిస్తే తమకు పై నుంచి ఆదేశాలు ఉన్నాయని చెప్పడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. వాస్తవానికి తమ భూమి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో లేదని పిటిషనర్లు తెలిపారు. గతంలోనే రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్ అధికారులు ఇక్కడ సర్వే చేసి, ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే తమ కొంత భూమిని స్వాధీనం చేసుకున్నారని, బఫర్ జోన్‌లోకి వచ్చే 30 మీటర్ల భూమిని స్వాధీనం చేసుకుని, అందులో వంద అడుగుల రోడ్డును నిర్మించారని తెలిపారు. ఎఫ్‌టీల్ పరిధి నుంచి 30 మీటర్లలోపు ఎలాంటి కట్టడాలు ఉండకూడదని 07.04.2012లో ఇచ్చిన జీవో 168 పేర్కొంటున్నది. దీని ప్రకారంగా చూసినా తమ భూమి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండే ఆస్కారమే లేదని, బఫర్‌జోన్‌లో కూడా లేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోకి రాని తమ భూమి విషయంలో జోక్యం చేసుకునేందుకు హైడ్రా అధికారులకు ఎలాంటి అధికారం లేదని కోర్టుకు విన్నవించారు. ఇది పట్టాభూమి కావడంతో బఫర్ జోన్ మీదుగా వెళ్లిన వంద ఫీట్ల రోడ్డుకు జీహెచ్‌ఎంసీ తమకు డెవలప్‌మెంట్ రైట్స్ సర్టిఫికెట్ రూపంలో దాదాపు ఎకరంన్నర భూమికి నష్టపరిహారం కూడా చెల్లించిందని కోర్టుకు తెలిపారు. హైడ్రా అధికారులు రాత్రి పూట భూముల్లోకి వచ్చి, బుల్డోజర్లతో భవంతులను ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేస్తున్న అంశాన్ని ప్రస్తావించిన పిటిషనర్లు.. తమ భూమిలోని నిర్మాణాల విషయంలోనూ ఇలానే జరుగుతుందేమోననే ఆందోళనలు వ్యక్తం చేశారు. తమ భూమి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల పరిధిలో లేనందున వారిని జోక్యం చేసుకోవద్దని ఆదేశించాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్‌ల అనుభవంలో ఉన్న భూమి విషయంలో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులు జోక్యం చేసుకోవద్దని పేర్కొంటూ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

# మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్19( సమయం న్యూస్) :** జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా అందుకున్నారు. జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందిం చారు. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ. 2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు. బుధవారం తెలంగాణ సచివాలయం సీఎం ఛాంబర్ లో



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మంత్రులు శ్రీమతి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్న జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్(ఆపరేషన్స్ -1), వినోద్ భార్గవ, కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా.సుధీర్ కుమార్, జల మండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి పత్తిని పరిశీలించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 19 :** వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు దాదాపు 30 వేల నుండి 40,000 ఎకరాలలో పత్తిని సాగు చేసుకుంటారని తెలిపారుఈ సంవత్సరం పంటలకు సరైన సమయంలో ఎరువులు యూరియా దొరకక, అధిక వర్షాలతో పంటలు పండక రైతులు సతమతమవుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిసిఐ పత్తి కొనుగోలలో మ్యాచర్ కారణంగా, ఆన్లైన్లో యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సవలక్ష ఆంక్షలు పెడుతూ రైతులను తీవ్రంగా ఇబ్బందుల గురి చేస్తున్నారని రైతులను ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేస్తుందని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు అంతేకాకుండా సీసీఐ కొను గోలు కేంద్రాల ద్వారా ఒక ఎకరానికి 7 క్వింటాల పత్తి మాత్రమే కొనుగోలు చేయడం చాలా దారుణమని తెలిపారు సిగ్గుచేటని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు అన్ని ఆంక్షలు మరణ శాపాలే అని తెలిపారు గత 20 సంవత్సరాలుగా గజ్వేల్ మార్కెట్ యార్డులో అన్ని రకాల పంటలు వడ్లు మొక్కజొన్నలు సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేశామని తెలిపారు నేడు కాంగ్రెస్ అసమర్ధ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గజ్వేల్ మార్కెట్ యార్డును మూసి వేయడం చాలా దారుణమని తెలిపారు వెంటనే వారం రోజులలో మూసివేసిన గజ్వేల్ మార్కెట్ యార్డ్ ను ప్రారంభించకపోతే వేలాది మంది రైతులతో కలిసి మార్కెట్ యార్డ్ ముందు ధర్నా చేసి మార్కెట్ యార్డును ప్రారంభి స్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు గజ్వేల్ మా ర్కెట్ యార్డ్ ను దాదాపు 8 కోట్ల రూపాయల గజ్వేల్ ప్రజల నిధులు నిల్వ ఉన్నాయి ఆ నిధులతోనే గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు



కాంగ్రెస్ మంత్రి మంజూరు చేశాము అనడం చాలా దారుణం అన్నారు కాంగ్రెస్ మంత్రి తీరు ఎలా ఉందంటే అత్తసొమ్మును అల్లుడు దానం చేసినట్లు గజ్వేల్ ప్రజల సొమ్మును మేము ఇస్తున్నామని చెప్పడం చాలా సిగ్గుచేటని ఎద్దేవా చేశారుఇప్పటికైనా రైతులకు ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా మద్దతు ధర కల్పిస్తూ అన్ని పంటలను కొనుగోలు చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో గజ్వేల్ మం డల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎంసీ రాజమౌళి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, వైస్ చైర్మన్ జగియోద్దీన్, సర్పంచులు దయాకర్ రెడ్డి, ఎంపిటిసి అశోక్ , ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, శ్యామల మల్లేశం, మామిడి శ్రీధర్, గంగిశెట్టి రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల చందు,అహ్మద్ రజనీకాంత్, లక్ష్మణ రావు, భాస్కర్, దయానంద్ రెడ్డి, రఘుపతి రెడ్డి, ప్రవీణ్, పర్వేజ్, సోషల్ మీడియా శివకుమార్ తదితరులున్నారు

# నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- వరల్డ్ టాయిలెట్ డే సందర్భం గా ఏర్పాటు చేసిన ర్యాలీ నీ ప్రారంభించిన మేయర్ కమిషనర్...
- ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్ పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకుల కు సన్మానం..

**వరంగల్ నవంబర్ 19( సమయం న్యూస్) :**వరంగల్ నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం వరల్డ్ టాయిలెట్ డే (నవంబర్ 19)ను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులు శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భం గా సెప్టిక్ ట్యాంక్ శుభ్రత పై ప్రజలలో అవగాహన కోసం సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ నీ మేయర్ కమిషనర్ లు సంయుక్తం గా ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ మాట్లాడుతూ సమగ్రం గా బహిరంగ మల మూత్రాల విసర్జన రహిత నగరం గా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతుందని ఇందుకోసం చట్టం లో సూచించిన విధం గా ప్రతి 3 సం. ఒకసారి




తప్పని సరిగా ఇంటి లో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ సైతం సెప్టిక్ ట్యాంక్ ను శుభ్ర పరచుకోవాలనీ ఇందుకోసం గతం లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) వారి సహకారంతో హన్మకొండ లోని ఆదర్శ కాలనీలో ప్రయోగాత్మకం గా చేపట్టి విజయ వంతం అయ్యామని ప్రజలు బహిరంగంగా మల మూత్ర విసర్జనకు చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగించుకోవాలని సేకరించిన మలాన్ని అమ్మవారి పేట లో గల ఎఫ్ ఎస్ టి పి కి తరలించబడుతుందని మేయర్ అన్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు బైక్ ర్యాలీ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఖాజీపేట వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను నరేందర్ భాస్కర్ తో పాటు సూపరిండెంట్ దేవేందర్ ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ కు ఎంపికైన క్రీడాకారులను సన్మానించిన వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ నవంబర్ 19 :** గజ్వేల్ ఫుట్ బాల్ అసోసియేషన్ నుండి గజ్వేల్ పట్టణానికి చెందిన అండర్ 14 కు ఎర్రవాడ హర్షవర్ధన్ కుమ్మరి సాయి అండర్ 17 కు ఫుట్బాల్ ఎస్ జి ఎఫ్ నేషనల్ కు సెలెక్ట్ అయిన సందర్భంగా గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి హర్షవర్ధన్ మరియు కుమ్మరి సాయిని అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ ఆయాంలో తూప్రాన్ రోడ్డులోని ఆర్ టి ఓ ఆఫీస్ దగ్గర ఫుట్బాల్ గ్రౌండ్ ను కేటాయించడం జరిగిందన్నారు గతంలో గజ్వేల్ పట్టణంలో ఫుట్బాల్ రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి గజ్వేల్ లో జరగాయన్నారు, బిఆర్ఎస్ కెసిఆర్ హయాంలో గజ్వేల్ క్రీడలకు నిలయంగా మారిందన్నారు క్రీడలకు టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదన్నారు గజ్వేల్ లో ఈ రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రస్థాయి గాని జాతీయస్థాయి పోటీలను నిర్వహించలేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల పట్ల క్రీడాకారుల పట్ల చిన్నచూపు చూస్తుందని తెలిపారు గజ్వేల్ నుండి నేషనల్ ఫుట్బాల్ సెలెక్ట్ అయిన హర్షవర్ధన్ కుమ్మరి సాయి తమ క్రీడలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయిలో ఆడి గజ్వేల్ పట్టణానికి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు భవిష్యత్తులో అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజా విరాసద్ అలీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీయోదీన్ కౌన్సిలర్లు, గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ రవీందర్ ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, మరికంటి కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, హనుమంత్ రెడ్డి, అహ్మద్, సోషల్ మీడియా కుమ్మరి పోచయ్య,కొలిచేలిమి యాదగిరి, కరీం,నర్సింలు,సత్యనారాయణ, తదితరులున్నారు

# ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజును కలిసిన డ్రైవర్ యూనియన్ నాయకులు





**బాన్సువాడ, నవంబర్ 19 (సమయం న్యూస్) :** బాన్సువాడ పట్టణంలోని పీఎస్ఆర్ టాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజు నూతన కార్యవర్గ నాయకులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు షహాబ్, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున అప్ప, అధ్యక్షులు జాంగీర్, డివిజన్ అధ్యక్షులు ఖాజా, కార్యదర్శి సజ్జాత్, ఉపాధ్యక్షులు దాసరి అశోక్, సభ్యులు రంజిత్, కుషిద్, శేఖర్, జబ్బార్, సర్ఫరాజ్, మౌలానా, యూనిస్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- కోస్గి సీఐ సైదులు.
- నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు




**మద్దూరు మున్సిపల్(మం)నవంబర్19(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూర్: ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లతో కోస్గి ఇన్స్పెక్టర్ సైదులు అందరూ కలిసి మద్దూర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన ప్రదేశాల్లో సరైన బారికేడింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు మాట్లాడుతూ... ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించే వాహనదారులపై స్పాట్ చలాన్లు విధించినట్లు తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రతను కాపాడేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనీ సీఐ తెలిపారు.

## ఆక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలను సందర్శించిన పోలీస్ అధికారులు, హైవే ఇంజనీర్లు








**పరిగి మున్సిపల్(మం)నవంబర్19(సమయం న్యూస్) :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్సిడెంట్స్ (బ్లాక్ స్పాట్స్) జరిగే ప్రదేశాలలో వికారాబాద్ జిల్లా పరిగి సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై బి. మోహన్ కృష్ణ తో పాటు నేషనల్ హైవే నెం.163 డిఈఈ నరేందర్, జెఈఈ సురేందర్ బుధవారం సందర్శించారు. అట్టి ప్రదేశాలలో యాక్సిడెంట్స్ నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలు,అక్కడి ప్రమాదాలకు కారణాలను విశ్లేషించి, నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రదేశాలలో తరచుగా ప్రమాదాలు జరిగే కారణాలను అధ్యయనం చేయడం, వాటిని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు వంటివి చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## ఎలక్ట్రికల్ బస్ లకు స్థల కేటాయింపునకు చర్యలు

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి పీఎం ఈ-బస్ సేవ పై
- నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న మేయర్.



**వరంగల్ నవంబర్19( సమయం న్యూస్) :** ఎలక్ట్రికల్ బస్ లకు స్థల కేటాయింపునకు చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్ టి సి అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పీఎం ఈ-బస్ సేవ లో భాగంగా వరంగల్ నగరానికి 100 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరు చేయడం జరిగిందని వాటి నిర్వహణ కు ఒక డిపో అవసరం అని ఇందుకోసం సుమారు 10 ఎకరాల స్థలం ,వాహనాలను నిలపడానికి (పార్కింగ్), ఛార్జింగ్ స్టేషన్ ల ఏర్పాటు కు అవసరం అని అంతే కాకుండా ఇట్టి నిర్వహణకు రూ.10 కోట్లు అందజేస్తుందని ఇందుకోసం గతం లో ఆర్ టి సి వారు బల్దియా కు లెటర్ రాయడం జరిగిన నేపథ్యం లో సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందని నగరం లో ఇందుకు అనువైన స్థలం కోసం క్షేత్ర స్థాయి లో పర్యటించి గుర్తిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఆర్ టి సి ఆర్ఎం విజయ భాను డిపో మేనేజర్ ధరం సింగ్ ఈ ఈ మాధవి లత ఏ ఈ సరిత డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్ పాల్గొన్నారు

## వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

**జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం**



**హనుమకొండ నవంబర్19( సమయం న్యూస్) : :** వయో వృద్ధులను మనందరం గౌరవించుకోవడం బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వై.వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం( ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పెన్షనర్స్ )ను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాదరణ గురవుతున్న వయోవృద్ధుల కొరకు ఓల్డేజ్ హోమ్స్ ఉన్నాయని, అలాగే తల్లి తండ్రులని పట్టించుకోని వారి పిల్లలపైన తల్లి తండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో ట్రిబ్యునల్ ద్వారా వయో వృద్ధులను పట్టించుకోని పిల్లల నుండి రూ. 10 వేల వరకు నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులకు వయో వృద్ధులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వరూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్,స్టాఫ్ నర్స్ సుమలత ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్ రెడ్డి, రామమూర్తి, నర్సయ్య,నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారి,యుగేందర్, రాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 1.98 కోట్ల రూపాయలతో పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి

- మంజూరు చేసిన 3 షెడ్లు, టాయిలెట్ బ్లాక్స్,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్
- హామ్ పథకం లో 10 వేల కోట్లతో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు
- ఒఆర్ఆర్ నుండి లగచర్ల పారిశ్రామిక వాడ వరకు రేడియల్ రోడ్డు









**పరిగి మున్సిపల్(మం)నవంబర్,19(సమయం) :** వికారాబాద్ జిల్లా పరిగి మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పరిగి పట్టణంలో 1.98 కోట్ల రూపాయలతో మంజూరు అయినటువంటి నూతన షెడ్లు, టాయిలెట్స్, అలాగే సిసి రోడ్లకు మార్కెటింగ్ పాలక వర్గంతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి పరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధి గురించి ప్రతిపాదనలు తీసుకువెళ్లి ప్రత్యేక చొరవ తీసుకొని రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు.తమ పంటలను అమ్ముకోవడానికి మార్కెట్ కి వచ్చే రైతులు ఏలాంటి ఇబ్బంది కాకుండా షెడ్ల నిర్మాణం అలాగే సిసి రోడ్లు మరియు టాయిలెట్స్ త్వరలో కట్టి అందుబాటులోకి తెస్తామని రైతులను అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రైతులకు పంట కొనుగోలు కేంద్రాలకు సంబంధించినటువంటి ఏలాంటి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్ని రకాల పంటలను కొంటుందని తెలిపారు..పరిగి ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి పనులను చేపడుతున్నామని దాంతో భాగంగానే హామ్ పథకం ద్వారా పదివేల కోట్ల రూపాయల వెచ్చించి ప్రభుత్వం ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని ప్రధాన లక్ష్యంతో మంజూరు చేసిందని గుర్తు చేశారు.రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి గ్రామానికి బీడీ రోడ్డు కట్టాలని ప్రధాన లక్ష్యంతో హామ్ పథకం తెచ్చామని అన్నారు.ఒఆర్ఆర్ నుండి లగ చేర్ల వరకు రేడియేల్ రోడ్డు మంజూరు అయ్యిందని ఈ రోడ్డు నిర్మాణం వల్ల లాగా చర్ల పారిశ్రామిక ప్రాంతానికి ఒఆర్ఆర్ రోడ్డు నుండి అత్యున్నత టెక్నాలజీ తో కూడినటువంటి ప్రపంచ స్థాయి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ రోడ్డు పరిగి మండలం, దోమ మండలం పలు గ్రామాల ద్వారా నగచర్ల పారిశ్రామిక వాడకు చేరుకుంటుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిగి కి విచేసి రైతులకు విద్యుత్ సమస్యలను తీర్చడానికి సుమారు 100 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు ఇవ్వడం జరిగింది అని తెలి పారు. అదేవిధంగా సుమారు 1000 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారని గుర్తు చేశారు.ఇప్పటికే రైతులకు మూడో విడతలుగా రైతు భరోసా నిధులు మంజూరు చేశారని పోయిన విడతలో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు వేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ఉన్నారని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి సహకారంతో చేపడుతామని తెలిపారు.. రాబోయే రోజుల్లో మరిన్ని సదుపాయాలు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్ సిద్ధాంతి పార్థసారథి పంతులు పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మండలాధ్యక్షుడు సురేంద్ర ముదిరాజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరెల పంపిణీ విజయవంతం చేయండి.

- జిల్లా కలెక్టర్ విజేందిర బోయి



**మహబూబ్ నగర్ నవంబర్19( సమయం న్యూస్).:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి" పేరున "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.

బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహాచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు.18 సం లు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరల ను పంపిణీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు.ప్రతి గ్రామంలోని మహిళలకు చీరలు పంపిణీ జరగాలని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమం లో అందరూ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూఏ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఏ ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం .ఏ ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏ ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి.

ఏ నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి. ఏ పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి .ఏ "మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. ఏ ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించండి.ఏ స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాము.ఏ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాము. అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశాము.ఏ స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం . దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

ఏ 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము.

ఏ మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసాము.ఏ పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేసాం.ఏ ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. ఏ స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం .ఏ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం.

ఏ కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది .ఏ జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలి.ఏ ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి.ఏ గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది.

ఏ మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది .ఏ వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధు-సూదన్ నాయక్,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారిని నిఖిల,ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు స్వయం సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

## బిల్లుల చెల్లింపుల కోసం అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్.

- ఏంబి ల ఆధారం గా పూర్తి చేసిన పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన

**వరంగల్ నవంబర్19( సమయం న్యూస్) :** వరంగల్ పరిధిలోని చేపట్టి పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు పూర్తి చేసిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏనుమముల మార్కెట్, కొత్తవాడ 80 ఫీట్ల రోడ్,అండర్ బ్రిడ్జి రంగశాయి పేట కరీమాబాద్ ప్రాంతాల్లో పూర్తి చేసిన బీటీ,సి సి రోడ్లు, డ్రైన్ లను ఎం బి (మెజర్మెంట్ బుక్) లో నమోదు చేసిన కొలతల ఆధారం గా పరిశీలించారు.వీటి ఆధారం గా కాంట్రాక్టర్ లకు బిల్లు ల చెల్లింపు ఉంటుందని కమిషనర్



తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ సంతోష్ బాబు, డి ఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండో టెస్టులో గిల్ ఆడతాడా?




భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకుముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్ప్యాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్తాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ XIలో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా A జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు వెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు. నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు. అతడు జట్టులో చేరడంతో భారత్ ప్లేయింగ్ ఎలెవన్ లో మార్పులు చేయడం ఖాయం. గిల్ ఆడకపోతే నితీష్ రెడ్డికి నేరుగా ప్లేయింగ్ XIలో అవకాశం లభిస్తుంది. సీనియర్లు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నారు. నితీష్ రెడ్డి తన టెస్ట్ కెరీర్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 386 పరుగులు చేశాడు. ఇందులో ఒక అద్భుతమైన సెంచరీ ఉంది. అది కూడా ఆస్ట్రేలియాపై చేయడం విశేషం. బౌలింగ్‌లో 8 వికెట్లు తీశాడు. 2024లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఈ తెలుగు తేజం నిరంతరం భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఫోకస్‌లో ఉన్నాడు. గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. లేనిపక్షంలో రాహుల్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యత అప్పగించే అవకాశం లేకపోలేదు.

# చరిత్ర సృష్టించిన డారిల్ మిచెల్

## వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా రికార్డు



అంతర్జాతీయ క్రికెట్ మండలి బుధవారం మధ్యాహ్నం వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు సంబంధించిన తాజా ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో ఒక చారిత్రక మార్పు జరిగింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ మూడు వారాల పాటు కొనసాగిన నంబర్-1 వన్డే బ్యాటర్ స్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్‌కు చెందిన డాషింగ్ బ్యాట్స్‌మెన్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడంతో 46 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక ఆటగాడు వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మాత్రం టీమిండియా స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్, వెస్టిండీస్‌తో నవంబర్ 16న జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 119 పరుగుల అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. ఈ ప్రదర్శన అతనికి ర్యాంకింగ్స్‌లో భారీగా కలిసొచ్చింది. మిచెల్ ఏకంగా నంబర్-1 స్థానానికి చేరుకోవడం ద్వారా 1979లో గ్లెన్ టర్నర్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దురదృష్టవశాత్తు, మిచెల్ నడుము నొప్పి కారణంగా ఈ సిరీస్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. మరోవైపు, పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగులు చేయడం వలన, ఆరు స్థానానికి చేరుకోగా, మహ్మద్ రిజ్వాన్ 22వ స్థానానికి, ఫఖర్ జమాన్ 26వ స్థానానికి ఎగబాకారు. వన్డే ఫార్మాట్‌లో బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ తన నంబర్-1 స్థానాన్ని కొనసాగించాడు. పాకిస్తాన్ లెగ్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 3 వికెట్లు పడగొట్టి 11 స్థానాలు ఎగబాకి ఏకంగా 9వ స్థానానికి చేరుకున్నాడు. అలాగే, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ 5 స్థానాలు మెరుగుపరుచుకుని 23వ స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌కు చెందిన జాయ్‌డెన్ సీల్స్, రోస్టన్ చేజ్ కూడా ర్యాంకింగ్స్‌లో మెరుగుదల సాధించారు. టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా మొత్తం 6 వికెట్లు పడగొట్టడం వలన ఈ స్థానం పదిలమైంది. భారత స్పిన్నర్లలో కూడా మంచి పురోగతి కనిపించింది. కుల్‌దీప్ యాదవ్ రెండు స్థానాలు పైకి వచ్చి తన కెరీర్‌లో అత్యుత్తమంగా 13వ స్థానాన్ని చేరుకోగా, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో ఉన్నాడు. సౌతాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ ఈడెన్ గార్డెన్స్‌లో 8 వికెట్లు తీయడంతో 20 స్థానాలు పైకి వచ్చి 24వ స్థానంలో నిలిచాడు.

# కామెరాన్ గ్రీన్‌పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్



సన్ రైజర్స్ హైదరాబాద్.. మినీ వేలంలో పోటీకి సిద్ధమైంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కోరుతున్న ఆ ప్లేయర్ కోసం గట్టిగా పోటీ పడనుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలన్నీ కూడా తమ కోర్ టీంపై నమ్మకాన్ని ఉంచాయి. ముఖ్యంగా బెంచ్‌కే పరిమితమైన ప్లేయర్స్, నిలకడలేమి ఆటగాళ్లకు గుడ్ బై చెప్పేయడానికి సిద్ధమయ్యాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్‌ను ముంబై టీంకు ట్రేడ్ చేసి.. రోహిత్ శర్మను తీసుకుంటుందని.. అలాగే హెన్రిచ్ క్లాసెన్‌ను వేలంలోకి వదిలేసి.. మళ్లీ కొనుగోలు చేస్తుందని టాక్ వినిపించింది. అయితే వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ కావ్యపాప.. తన కోర్ టీంపై మళ్లీ భరోసాతో ముందుకు వెళ్తోంది. కావ్యా పాప కోర్ టీం విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కచ్చితంగా మరోసారి ఓపెనింగ్ బ్యాటర్లుగా బరిలోకి దిగనున్నారు. అలాగే మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ ఉండకనే ఉన్నారు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి, అనికేట్ దిగనుండగా.. వీరికంటే ముందు మరో ఆల్‌రౌండర్- కమ్ ఫినిషర్ రోల్ కోసం ఓ ప్లేయర్‌ను వేలంలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ యాజమాన్యం ఆసక్తిగా చూస్తోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా అతడి కోసం కోట్లు అయినా ఖర్చు చేయాలని చెప్పాడట. అతడెవరో కాదు.. కామెరాన్ గ్రీన్. గాయం నుంచి కోలుకున్న ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్.. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో దుమ్ములేపుతున్నాడు. అలాగే మరికొన్ని రోజుల్లో యాషెస్ టెస్ట్ సిరీస్ ప్రారంభం అవుతుండటంతో.. అందరి ఫోకస్ అతడిపైనే పడింది. ఇక్కడ కామెరాన్ గ్రీన్ కోసం హైదరాబాద్‌కు మినీ వేలంలో గట్టి పోటీ ఎదురయ్యేలా కనిపిస్తోంది. అటు కేకేఆర్, చెన్నై కూడా ఈ ఆల్‌రౌండర్ కోసం పోటీ పడుతున్నాయి. మరి ఎవరికి దక్కుతాడో చూడాలి.

# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ




భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు 47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత, ఇబ్రహీం జద్రాన్ (764), శుభమాన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక 3 స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోవడం వలన బాబర్ ఆజం (ఆరో స్థానం) ప్రయోజనం కలిగింది.




# భారత్‌కు ఘోర పరాజయం..!

## 2-1తో భారత్-ఏ జట్టు సిరీస్ కైవసం

సౌతాఫ్రికా-ఏతో అనధికార మూడు వన్డేల సిరీస్‌లో భారత్-ఏకు ఘోర పరాజయం ఎదురైంది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని భారత్-ఏ జట్టు 72 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను భారత్-ఏ జట్టు 2-1తో కైవసం చేసుకుంది. ఆఖరి అనధికార వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లుహాన్ డ్రీ ప్రిటోరియస్(98 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 123), రివల్డో మూన్‌సమీ(130 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107) సెంచరీలతో రాణించారు. భారత్-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీసారు. అనంతరం భారత్ 49.1 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని(66 బంతుల్లో 8 ఫోర్లతో 66), ఇషాన్ కిషన్(67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ తిలక్ వర్మ(11), అభిషేక్ శర్మ(11), రుతురాజ్ గైక్వాడ్(25) దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో పీటర్(4/48) నాలుగు వికెట్లు తీయగా.. మోరెకి(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు సన్నాహకంగా ఈ మూడు అనధికార వన్డేలను నిర్వహించారు. ఈ టోర్నీలో రాణించిన ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ 117, 68 పరుగులతో రాణించాడు. అతనికి సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దక్కవచ్చు. ఈ మూడు వన్డేల్లో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి వన్డే రాంచీ వేదికగా జరగనుండగా.. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్-కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది. ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.

# డిసెంబర్ 31 నుంచి నటనకు ఇక స్వస్తి

## సినీ ప్రస్థానానికి గుడ్‌బై చెప్పిన నటి తులసి

ప్రముఖ నటి తులసి తన దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలికారు. డిసెంబరు 31 నుంచి అధికారికంగా రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. తన రిటైర్‌మెంట్ జీవితాన్ని షిరిడీ సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపి అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు. 1967లో బాలనటిగా రంగప్రవేశం చేసిన తులసి ఇప్పటి వరకు సుమారు 300కు పైగా తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇటీవలి వరకు ఆమె అనేక సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలు వేసి మెప్పిస్తూ వచ్చారు. డిసెంబరు 31న షిరిడీ దర్శనానికి వెళ్తున్నానని, ఆ రోజు నుంచే తన రిటైర్‌మెంట్ ఉంటుందని ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. రిటైర్‌మెంట్ జీవితాన్ని సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1967లో తులసి సినీ రంగ ప్రవేశం చేశారు. 1974లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన తమిళ చిత్రం 'ఆరంగేట్రం'లో బాలనటిగా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి భాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. ఆనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీ ఇచ్చారు. విశ్వనాధ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన తులసికి బాలనటిగా శంకరాభరణం ఎనలేని కీర్తిని తీసుకు వచ్చింది. ఆ తర్వాత చిరంజీవి హీరోగా వచ్చిన శుభలేఖ సినిమాలో సుధాకర్‌కు జోడీగా మెప్పించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.





# ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వి వేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవం ఓబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.

ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించ ను ఓన్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

# నిన్న అదితి.. నేడు శ్రియా

## నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.




# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. 'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.

# మరో వివాదంలో ధనుష్

## టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు





నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు. అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని వేడుకుంది..ట్రోలింగ్, వైరల్ చేసే ముందు ఒరిజినల్ వీడియోను చూడండి అని కోరింది. మాన్య గతంలో తెలుగులో జెమిని టీవీలో వచ్చిన భాగ్య రేఖ అనే సీరియల్‌లోనూ నటించింది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**